తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
4 ఏప్రిల్ 2025
పేజీలు : 08



Follow :

# అర్హులందరికీ సన్న బియ్యం

- మంత్రి సీతక్క
- కమలాపురంలో 45 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన
- 23 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేత



**మంగపేట ఏప్రిల్ 03(జనంసాక్షి) :** అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యాన్ని అందించి ప్రతి ఒక్క నిరుపేద కుటుంబంలో ప్రతి ఒక్కరూ కడుపునిండా అన్నం తినే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సివిల్ సప్లైశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గురువారం మంగపేట మండల పర్యటనలో భాగంగా ముందుగా కమలాపురం గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ గ్రాంట్ నుండి సుమారు 45 లక్షల రూపాయల నిధులతో దళితవాడల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం అదే గ్రామంలో ఉచిత సన్నబియ్యం పథకాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క) మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రవేశపెట్టిన పథకం ప్రతి పేదవాడికి కడుపునిండా ఆహారం అందించాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు ఆధ్వర్యంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీతక్క తెలిపారు. అదేవిధంగా ఉచిత సన్న బియ్యం పక్కదారి పట్టకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతూ సన్న బియ్యం పక్కదారి పట్టకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మంగపేట మండల కేంద్రంలోని ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి పథకానికి నూతన వధువు, వరులు దరఖాస్తు చేసుకోగా గురువారం 23 మందికి మంజూరు కాగా మంత్రి సీతక్క లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎం డిసిఎస్ఓ రాంపతి, స్థానిక తహసిల్దార్ తోట రవీందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బద్రు నాయక్, డిప్యూటీ తహసిల్దార్ మల్లేశ్వరరావు, ఎంపీఓ జంపాల మమత, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని టీ హబ్, సెంట్రల్ డ్రగ్స్ స్టోర్, ఎన్.సి.డి సెంటర్, డైస్ బిల్డింగ్ ను పరిశీలించి తదుపరి వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేయబోయే స్కాన్ మిషన్ కోసం ఆసుపత్రి సూపరింటెండెంట్ తో కలిసి పరిశీలించి, టీ హబ్ లో ఒక గదిని ఎన్.సి.డి సెంటర్ ఏర్పాటు చేసిన గదులను పరిశీలించారు. టీ హబ్ లో రోగుల పట్టికను పరిశీలించి టీ హబ్ లో జరుగుతున్న పరీక్షల గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డ్రగ్ స్టోర్ లో నిల్వ ఉన్న మందుల గురించి వివరాలు అడిగారు. రిజిస్టర్లను పరిశీలించారు. జిల్లాలో ఆసుపత్రులకు వైద్య సేవలకోసం వచ్చే ప్రజలకు అనుగుణంగా సీజనల్ వ్యాధుల మిగతా 2లో..

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 3, (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి జిల్లా అధికారులతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంతో పాటు రాష్ట్రస్థాయిలో జిల్లాకు సంబంధించి వస్తున్న దరఖాస్తులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణిలో త్రాగునీరు, పోడు భూములు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పింఛన్లు, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, విద్యుత్ తదితర అంశాలకు సంబంధించి ప్రజావాణిలో వస్తున్న దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని, రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాకు సంబంధించి అందిన దరఖాస్తులను ఆయా ప్రాంతాల పరిధిలోని అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం మండల, సబ్ డివిజన్, జిల్లా స్థాయిలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాల్లో అందుతున్న దరఖాస్తులలో పొందుపరిచిన విషయాన్ని పరిశీలించి రెవెన్యూ రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో సందర్శించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి, ఏప్రిల్ 3, (జనంసాక్షి) :** పేదల సంక్షేమమే ప్రభుత్వ ద్యేయం అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. గురువారం ఆయన బెల్లంపల్లి మండలం బుదాకలాన్, బెల్లంపల్లి పట్టణం బజార్ ఏరియా రోడ్ నెంబర్ 3 లోని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారికి సన్నబియ్యం చేరాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకు వస్తున్నాం అని వివరించారు. ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందని అన్నారు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈపథకం సజావుగా అమలవ్వాలని, బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాను త్వరలోనే నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ అర్హులందరికీ సన్న బియ్యం అందిస్తామన్నారు. ప్రభుత్వానికి సన్నాలు అందించిన రైతులకు రూ 500 బోనస్ అందించామన్నారు. సన్న వడ్లు మిల్లింగ్ చేసి ఈ పథకాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా పొరపాట్లు జరిగితే లబ్ధిదారులు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్లలో సరిపడ సన్న బియ్యం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ జ్యోత్స్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, టీపీసీసీ సభ్యులు చిలుముల శంకర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, స్థానిక మాజీ కౌన్సిలర్ రాజులాల్ యాదవ్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడి పున్నం చందు, మాజీ కౌన్సిలర్ గెల్లి రాయలింగు, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్, స్థానిక డీలర్ ఏ ఓదెలు, పలువురు మాజీ కౌన్సిలర్లు, డీలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలోనే వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేస్తాం

● వర్కింగ్ జర్నలిస్టుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చుతాం : మంత్రి సీతక్క



కొత్తగూడ ఏప్రిల్ 3 (జనంసాక్షి) : ప్రజా పాలన లోనే వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని, వర్కింగ్ జర్నలిస్టుల చిరకాల ఆకాంక్ష అయిన ఇళ్ల స్థలాల మంజూరు సమస్యను కూడా పరిష్కరిస్తామని రాష్ట్ర మంత్రి సీతక్క పేర్కొన్నారు. గురువారం నాడు టీయూడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక శాసన సభ్యురాలు,రాష్ట్ర మంత్రి సీతక్కకు ములుగు క్యాంప్ కార్యాలయంలో కొత్తగూడ ఐజేయు సభ్యులు కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించినటువంటి వర్కింగ్ జర్నలిస్టులను అన్యాయాలకు గురి చేసినటువంటి దుస్థితి గత పాలకులదేనని, మీడియా రంగాన్ని అనేక విభాగాలుగా విభజించి ఫోర్త్ ఎస్టేట్ అనే రంగాన్ని పూర్తిగా కనుమరుగు అయ్యే విధంగా వ్యవహరించారు. కచ్చితంగా వర్కింగ్ జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఇళ్ల స్థలాలు,ఆరోగ్యశ్రీ ,హెల్త్ కార్డుల మంజూరు, వర్కింగ్ జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో విధి విధానాలు చేపడుతున్నామని అన్నారు.కచ్చితంగా వర్కింగ్ జర్నలిస్టులకు చిరకాల ఆకాంక్ష కోరికైనా ఇళ్ల స్థలాల మంజూరుకు తన వంతు కృషి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షుడు ఎస్. కె .సల్మాన్ పాషా, జిల్లా నాయకులు శెట్టి పరశురాం, మహమ్మద్ అజ్మీర్, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేశ వెంకటేశ్వర్లు, మండల ప్రచార కార్యదర్శిలు తీగల ప్రేమ్ సాగర్,ఈక నరేష్, ఉబ్బని శ్రీహరి,గంగిశెట్టి రాకేష్ వర్మ,ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్,యూనియన్ నాయకులు చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్,తాటి సుదర్శన్, భిక్షపతి,గట్టి సుధాకర్, అశోక్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి



బెల్లంపల్లి, ఏప్రిల్ 3, (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలోని ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరు తూ బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కట్టా రాంకుమార్ గురువారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు వినతిపత్రాన్ని అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలో ఆటో డ్రైవర్లు తాగునీరు లేక సతమతమవుతున్నారని, ఆటో స్టాండ్ వద్ద తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ఆటో డ్రైవర్ కోసం భోజన, విశ్రాంతి భవనం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. బెల్లంపల్లి పట్టణ, నియోజకవర్గ ప్రాంత ప్రజలకు, ఆటో డ్రైవర్ల కోసం ఆటో స్టాండ్ ల వద్ద ప్రత్యేకంగా టాయిలెట్స్ చేయించాలన్నారు. ఇండ్లు లేని ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే ద్వారా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ సీనియర్ కౌన్సిలర్ గెల్లి రాజలింగు, ఆటో యూనియన్ నాయకులు షేక్ సర్దార్ హాలీ, భాస్కర్, రాజ్ కుమార్, కిరణ్, గుడిసెల వెంకటేశ్వర్లు, భరత్, శ్యామ్ పాల్గొన్నారు

## భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

మందులు, యాంటీ బయోటిక్స్ ఇతర అత్యవసర వ్యాక్సిన్లను, మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మందుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని సూచించారు. పక్కనే ఉన్న డైట్ బిల్డింగ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు అనువుగా ఉంటుందా, లేదా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆసుపత్రిలో జరుగుతున్న సేవలు, సౌకర్యాలు, సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. ఆసుపత్రిలో కావలసిన అవసరాలపై నివేదికలు అందించాలని ఆసుపత్రి పర్యవేక్షకుడిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ విప్లవాత్మక మార్పు



రామకృష్ణాపూర్, ఏప్రిల్ 03 (జనంసాక్షి) : ప్రభుత్వ చౌకధర దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం విప్లవాత్మక మార్పు అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7,8,10 చౌకధర దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం కళ, పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య లు ప్రారంభించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పొలం సత్యం, పనాసరాజు, మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్, శ్యాం గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ,సత్యం, చంద్రయ్య, పుల్లూరి కళ్యాణ్, మహిళా నాయకురాలు పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## అంబలి పంపిణీ



బెల్లంపల్లి, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కోడి యశోదమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు కోడి రమేష్ సహకారంతో అంబలి పంపిణీ చేశారు. చౌరస్తా వద్ద నిరుపేదలు, భవన నిర్మాణ కార్మికులు, కూలీలు, చిరు వ్యాపారస్తులు, ప్రయాణికులకు 700 మందికి పైగా ఉచితంగా అంబలి పంపిణీ చేశారు. శ్రీరామ నవమి సందర్భంగా రామాలయం వద్ద అంబలి పంపిణీ చేస్తామని, మరుసటి రోజునుంచి ప్రతి రోజు అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబలి పంపిణీ చేయనున్నట్లు తిలక్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో కోడి రమేష్ కుటుంబ సభ్యులు, తిలక్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రంగ రామన్న, కంటెవాడ నాగేష్ కుమార్, గెల్లి జయరాం, గరిగే రాజ్ కుమార్, ముత్తే వెంకటరాజం, భోగ శ్రీనివాస్, తిప్పు శ్రీనివాస్, గంట శ్రీనివాస్, కొయ్యడ శంకర్ గౌడ్, కనకయ్య గౌడ్, చింతల లోకేష్, లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## కుర్ర లచ్చవ్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



కడెం, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : కడెం మండలం లింగాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కుర్ర గంగాధర్ (డబ్బు యాదవ్) తల్లి కుర్ర లచ్చవ్వ జ్ఞాపకార్థంగా ఫౌండేషన్ ఏర్పాటు చేసి గురువారం రక్త శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి సుమారు 40 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు తదితరులున్నారు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ బియ్యం సరఫరా చేయాలి

● కబ్జాదారుల చెర నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలి



బెల్లంపల్లి, ఏప్రిల్ 3, (జనంసాక్షి) : అర్హులందరికీ రేషన్ బియ్యం సరఫరా చేయాలని, కబ్జాదారుల చెర నుంచి ప్రభుత్వ భూములు కాపాడాలని కోరుతూ గురువారం ఎంసీపీఐయూ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు వినతిపత్రాన్ని అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమానికి వచ్చిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ అర్హులైన ప్రజలందరికి రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ చేయాలని, భూ కబ్జాదారుల చెర నుండి ప్రభుత్వ భూములను కాపాడాలని అన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను భూకబ్జాదారులు కబ్జా చేస్తున్నారని, అధికారులకు సైతం ఎన్నోసార్లు వినతి పత్రాలు అందజేసిన కబ్జాదారులపై చర్య తీసుకోకపోవడంతో కొంతమంది అధికారులు, ప్రజా ప్రతినిధుల అండదండలతో యదేచ్చగా కబ్జా చేస్తున్నారని, భూ కబ్జాదారుల కబంధహస్తాల నుండి ప్రభుత్వ భూములను కాపాడి పరిరక్షించాలని అన్నారు. భూకబ్జాదారులపై పిడి యాక్ట్ నమోదు చేసి, అరెస్టు చేసి జైలుకు పంపించాలని డిమాండ్ చేశారు. అప్పుడే కొంతో గొప్పో ఈ భూ కబ్జాలు ఆగుతాయని, కొంతమంది భూ కబ్జాదారులు నకిలీ పేపర్లను సృష్టించి న్యాయస్థానాలను ఆశ్రయించి స్టేలు తెచ్చుకుంటున్నారని, వీటి పైన అధికారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం లేదని, వెంటనే రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ భూమి అని నిర్ధారిస్తూ ఈ స్టేలను సవాలు చేస్తూ న్యాయస్థానంలో వీరికి వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పట్టణ కార్యదర్శి ఆరెపెల్లి రమేష్, నాయకులు రాజశేఖర్, శ్రీనివాస్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్టు




బెల్లంపల్లి, ఏప్రిల్ 3, (జనంసాక్షి) : హెచ్సీయూ యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలపడానికి వెళ్తున్న బీజేవైఎం నాయకులను బెల్లంపల్లి వన్ టౌన్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈసందర్భంగా బీజేవైఎం మాజీ పట్టణాధ్యక్షుడు కునురాజుల ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హెచ్సీయూ అడవి భూములను అక్రమంగా అభివృద్ధి పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని అన్నారు. కమీషన్ పేరుతో సొమ్ము చేసుకోవాలని చూస్తుందని అన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. తల్లిలాంటి అడవులను నరికి వేయడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈదిక్కుమాలిన చర్యలని వెనక్కి తీసుకునే వరకు పోరాటం ఆగదని అన్నారు.

### ఉచిత వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణ కోసం కోచ్ ల నుండి దరకాస్తుల స్వీకరణ

భూపాలపల్లి, ఏప్రిల్ 3 (జనం సాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవిలో నిర్వహించనున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణకు కోచ్ ల నుండి దరఖాస్తును ఆహ్వానిస్తు న్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సి. హెచ్ రఘు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తముగా (10) కేంద్రాలలో మే 1 2025 నుండి 31 మే 2025 వరకు వివిధ క్రీడా అంశాలలో ఈ శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సాహక కోచ్ లు తమ పూర్తి వివరములతో 9 ఏప్రిల్ 2025 సాయంత్రము 4 గంటల లోపు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కార్యాలయము , జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయం నందు వారి దరఖాస్తులు సమర్పించవలెను. 14 సంవత్సరముల లోపు వయసు కలిగిన బాలబాలికలు ఈ శిక్షణ శిబిరములో పాల్గొనుటకు అర్హులు. అందుకు గాను ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు , సీనియర్ క్రీడా కారులు జాతీయ స్థాయి క్రీడాకారులు, ఈ శిక్షణ శిబిరాలు నిర్వహించవచ్చును. ఇందుకు గాను ప్రతి కోచ్ కి రూపాయలు 4,000/- గౌరవ వేతనంగా ఇవ్వబడును. ఇతర వివరాలకు సెల్ న.9618011096, 8125113132 లను సంప్రదించగలరు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలి


- సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పైన పోలీసులు నిర్బంధం ఆపాలి
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్



**చెన్నారావుపేట, ఏప్రిల్ 3(జనంసాక్షి):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలని విద్యార్థుల పై ఎస్ఎఫ్ఐ యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని అపాలని సీపీఎం వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హెచ్ సీయు భూముల రక్షణ కోసం పోరాటం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అదేవి ధంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి నాయకులను, సీపీఎం నాయకులను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని, కొత్త సీసాలో పాత సారాయి అన్న మాదిరిగా ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటని ఆయన అన్నారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని, అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఐదు రోజుల నుండి పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్ర శ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధి ంచారని కొంతమంది విద్యార్థులను రిమాండ్ చేసారని అన్నారు. పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం అనేది సిగ్గుమాలిన చర్య అని ఈ రకమైన పద్ధతులలో ఇబ్బందులకు గురిచేయడం అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజా స్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే వామప క్షాల మద్దతుతో అధికారంలోకి తీసుకువచ్చిన మీ ప్రభుత్వాన్ని అదే వామపక్షాల ఐక్యతతో కూల్చివేస్తామని హెచ్చరించారు.

# సన్న బియ్యం అందరికీ చేరాలన్నదే కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష

- జక్కుల అనితా వేణుమాధవ్



**జనగామ ప్రతినిధి, ఏప్రిల్ 3(జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చుడుతున్న సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచనల మేరకు జనగామ పట్టణలోని 17వ వార్డు లోని రేషన్ షాప్ లో సన్న బియ్యం 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనితా వేణుమాధవ్ పంపిణీ చేసారు. అనితా వేణుమాధవ్ మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడం జరుగుతుందని, దానిని జీర్ణించుకోలేని ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం మీద తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారని, భారతదేశంలోనే రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. పెద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు అధ్యక్షులు యండి కమాలుద్దీన్, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ బెజాడి కేశవులు, లగిశెట్టి శంకర్ లింగం, కడకంచి రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మచ్చ సందీప్, కందుల చంద్రకళ, కెమిడి స్వప్న ,కూరపాటి మాధవి, సులేఘం రాణి, బోనగిరి అండాలు, జంగిటి జయమ్మ, బాల నర్సమ్మ , మోటే రజిత, క్షిరాసాగర్ నర్సోజి తో పాటు డీలర్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం ప్రారంభం



**మహ ముత్తారం, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** మండలంలోని సింగారం, స్తంభంపల్లి, (పీకే), రేగుల గూడెం, గ్రామాలలో ఏఐసీసీ మరియు టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ,ఆధ్వర్యంలో ప్రారంభించి గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలంతా కలిసికట్టుగా గ్రామాలలో ప్రజలకు అవగాహన కోసం నిర్వహించడం జరిగింది. గురువారం ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కమిషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి , మహా ముత్తారం మండల ఇన్చార్జి పిప్పల రాజేందర్,పాల్గొని గ్రామంలో పాద యాత్ర నిర్వహించారు. గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించిన, ప్రకాష్ రెడ్డి , మరియు పిప్పల రాజేందర్ ఈ సందర్భంగా పలువురునాయకులుమాట్లాడుతు. మహాత్మాగాంధీ ,అంబేద్కర్,రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు ఎస్టీ సెల్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలలుగా అంధకారంలో పత్తి కుంట తండా వీధులు

- వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలి
- పత్తికుంట తండాలో ఇంటింటి సర్వేలో సిపిఐ(ఎం)గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య



**మరిపెడ, మార్చి 3 (జనంసాక్షి) :**మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని పత్తికుంటతండాలో గత మూడు నెలల నుండి వీధిలైట్లు వెలగటంలేదని , అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య అధికారులను కోరారు. సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై శనివారం పత్తికుంట తండాలో బృందం సభ్యులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ గత మూడు నెలల నుండి ఈ తండాలో రెండు బజారులకు వీధిలైటు జరగక చిమ్మ చీకటి ఉన్నట్లు తండావాసులు మా దృష్టికి తీసుకొచ్చారని ఆయన తెలిపారు. తండాలో ఒక బజారుకు సీసీ రోడ్డు లేదని దానిని నిర్మించాలని కోరారు. ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది మా తండా పై సవతి తల్లి ప్రేమను చూపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను కోరిన పట్టించుకోలేదని బృందానికి గిరిజన మహిళలు ఆవేదన వెళ్ళబుచ్చారు. సైడ్ కాలువలు లేవని వెంటనే సైడ్ ను ఉపాధి హామీ పనులలో భాగంగా నిర్మించాలని, కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నందిపాటి వెంకన్న ,జిన్న లచ్చయ్య,సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న ,తండావాసులు జాటోత్ బుజ్జి, జాటోత్ కవిత ,జాటోత్ కాంతి, బుజ్జి కౌసల్య ,నీల, సమత, ఉమా,తదితరులు ఉన్నారు.

# రైతులు దళారులకు వడ్లు విక్రయించి మోసపోద్దు

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్



**జనగామ ప్రతినిధి, ఏప్రిల్ 3(జనంసాక్షి):** వ్యవసాయ మార్కెట్ యార్డ్ (పత్తి మార్కెట్)లో చిటకోడూరు గ్రామ ఐకెపి సెంటర్ ప్రారంభించారు. రైతులు తమ ధాన్యం ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని, రైతుల శ్రేయస్సు కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొన్ని మాట్లాడారు. జనగామ వ్యవసాయ మార్కెట్ లో ఐకెపి సెంటర్‌కు వచ్చే రైతులు ఇంటి వద్దే వడ్లు ఆరబెట్టుకొని, నాణ్యత పాటించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే రైతులు వడ్లు విక్రయించాలని, సన్నలకు కూడా ప్రభుత్వం బోనస్ 500 కూడా ఇస్తుందని, రైతులకు ఐకెపి సెంటర్‌లో టార్పలిన్,మంచి నీరు మొదలగు కనీస సౌకర్యాలు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో DMO , ప్రత్యేక శ్రేణి కార్యదర్శి నరేందర్,APM కవిత,వైస్ ఛైర్మన్ కొల్లూరి నర్సింహులు, ఏఎంసీ డైరెక్టర్లు తోట కూరి రమేష్, ఎండీ బాష్మియా, వనపర్తి శ్రీనివాస్,బానోతు బస్సీ నాయక్,బోట్ల నర్సింగరావు, బండ కుమార్, సూపర్వైజర్ శ్రీనివాస్, నాగర్జున,ఐకెపి సెంటర్ CC భూక్య శ్రీనివాస్, చిట కోడూరు గ్రామ సంఘం అధ్యక్షురాలు దేవేంద్ర,కమిటీ సభ్యులు మంజుల,కళావతి, మహాల క్ష్మి, శైలజ, విజయలక్ష్మి, దాడువాయి లు,హమాలీలు,రైతులు,నాయకులు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్ధార్థ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



చెన్నారావుపేట, ఏప్రిల్ 3(జనంసాక్షి): చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలను ఎంఈఓ బైరి సరళ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించినట్లు తెలిపారు. ప్రతి ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలన్ని ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని సూచించారు. ఈ వేసవిలో అన్ని పాఠశాలలు ఒంటి పూట బడులు నడపాలని అలాగే ప్రభుత్వ సెలవు దినాల్లో పాఠశాలలు నడుపకూడదని సూచించారు. రెండు పూటల పాఠశాలలు నడిపిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే అన్ని పాఠశాలలు ఫార్మేటివ్, సమ్మేటివ్ పరీక్షల మార్కుల వివరాలను తొందరగా ఆన్ లైన్ చేయాలని సూచించారు. యూడైస్ ఫార్మెట్ ను ఎంఆర్సి కార్యాలయంలో రేపటి వరకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ పాఠశాల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, వెంకటేశ్వర్లు, అనిల్, సీఆర్పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలలో సేఫ్టీ సెక్యూరిటీ అడిట్

- మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ



**చెన్నారావుపేట, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆడిట్‌లో భాగంగా గురువారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో పాఠశాల స్టోర్ రూమ్, కిచెన్ షెడ్, తరగతి గదులను పరిశీలించారు. కస్తూరిభా పాఠశాల విద్యార్థులు సాధించినటువంటి విజయాలను ప్రచురించినటువంటి పుస్తకము కస్తూరి విజయము"ను విద్యార్థులకు అందజేయడం జరిగింది. పాఠశాల విద్యార్థులందరూ ఈ విజయ గాథలను చదివి ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, ఉపాధ్యాయునీలు షాహీన, రజిత, రజని, పల్లవి, రజిని, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది

**పరకాల, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** గరీబ్ కళ్యాణ అన్న యోజన పథకం ద్వారా అందరికీ ఆహారం పౌష్టిక సమాజంలో భాగంగా ప్రతి పేదవాడికి కడుపు నింపే విధంగా కేంద్ర ప్రభుత్వ సహకారాలతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పతకంలో భాగంగా గురువారం రోజున ప్రతి ఒక్క వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పథకంలో 5 కిలోల బియ్యం కేంద్రప్రభుత్వం 1 కిలో బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సందర్భంగా పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ ప్రజలకు సన్నబియ్యం ఎవరు ఇస్తున్నారో తెలియచేస్తూ సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. కరోనా సమయం నుండి 2028 వరకు కేంద్ర ప్రభుత్వం భారతదేశ వ్యాప్తంగా ప్రతి వ్యక్తికి 5 కిలోలు ఉచితంగా పంపిణీ చేస్తుందని,దీనికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఒక వ్యక్తికి ఒక కిలో ఇస్తూ మొత్తం మేమే ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నదని విమర్శించారు. అందుకోసమే లబ్ధిదారులకు తెలియజేసే విధంగా రేషన్ షాప్ వద్ద నరేంద్రమోదీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ప్రతి రేషన్ షాప్ డీలర్లు రేషన్ షాప్‌ల వద్ద నరేంద్ర మోడీ ఫోటో పెట్టేలా చొరవ తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ , కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిడి మహేందర్ రెడ్డి ,62 వ బూత్ అధ్యక్షులు తండ కుమారస్వామి ,శక్తి కేంద్ర ఇంచార్జి ఎదునూరి లింగయ్య, మాజీ సర్పంచ్ చిర్ర చక్ర పాణి, బీజేవైఎం నాయకులు కాసగాని సాంబ కుమార్, ప్రమోద్ కుమార్, తడుక సురేష్, వివన్ రెడ్డి, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి

- నూతన పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన
- కష్టపడే వారికి ఏలాంటి వ్యాధులు దరి చేరవు
- హాస్టల్లు ఇల్లు లాంటివి
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క





**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 03(జనంసాక్షి) :**విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటూనే చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని, జిల్లాలో నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం తాడ్వాయి మండలంలోని ప్రభుత్వ గిరిజన అశ్రమ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా , గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యా బోధన చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు తమ తమ హాస్టల్ లను ఇల్లు లాగా చూసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కష్టపడే ప్రతి వ్యక్తికి ఎలాంటి వ్యాధులు సోకవని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తూ ధరుఢ్యాం పెంపొందించుకోవాలని సూచించారు. గత కొద్ది నెలల క్రితం పలు కంపెనీల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యా బోధన చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని, రానున్న రోజులలో ఆశ్రమ పాఠశాలలో సైతం కంప్యూటర్ ద్వారా నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన చేయడం జరుగుతుందని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులకు త్వరగా తిన ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సైతం సులభతరంగా ఇంగ్లీష్ నేర్చుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ములుగు మండలం జగ్గన్నపేట, తాడ్వాయి మండలంలోని ఆశ్రమ కళాశాలలకు అధికారికంగా అనుమతి వచ్చిందని, చిన్నతనం నుండే కంప్యూటర్ ధ్యానం నేర్చుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఎంత జ్ఞానం ఉన్నప్పటికీ ఇంగ్లీష్, కంప్యూటర్ జ్ఞానం లేని పక్షంలో అంత వృధా అవుతుందని, రానున్న రోజులలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండాలని, పదిమందికి సహాయం చేసేలా, మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు, ఇతరులు గౌరవించే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలకు చేరుకున్న మంత్రికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం 15 కంప్యూటర్లు కలిగి ఉన్న ల్యాబ్‌ను ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుహాసిని, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదములు

- మల్లారం గ్రామస్తులు

**మల్హర్, ఏప్రిల్ 03(జనంసాక్షి) :**మండల కేంద్ర పరది లోని మల్లారం,రావుల పల్లి గ్రామాలలో వేసవి కాలం నీటి సమస్య రాకుండా ఉండాలి అని డిఎంఎల్ టి నిధులు ద్వారా నాలుగు బోర్ లు మంజూరు చేయిచిన మంత్రి శ్రీధర్ బాబు కి ధన్యవాదములు అని తెలిపారు. ఈ రోజు బోర్ బావులకు లకు భూమిపూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నేరేడుకొమ్మ రాజేశ్వర్ రావు, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి అవిర్నేనని రూపేష్ రావు, గ్రామ కమిటీ ఉపాధ్యాషులు లింగన్నపేట మురళి, మాజీ ఎంపీటీసీ ఆవిర్నేనిని ప్రకాష్ రావు, మాజీ ఎంపీటీసీ భూక్యా రాజునాయక్, మాజీ గ్రామ అధ్యక్షులు రెవేల్లి లింగయ్య,మాజీ వార్డ్ సభ్యులు లింగన్నపేట శ్రీధర్, మేకల రాజయ్య,కుంట సదానందం ముదిరాజ్,సీనియర్ కాంగ్రెస్



నాయకులు మెచినేని ఆగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.స్వామి రావు, పెరుక సురేష్,జంగా జంపయ్య, తోట సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణ సాధనకు కృషి చేసేది కమ్యూనిస్టులే



**లింగాల ఘనపురం, ఏప్రిల్03(జనంసాక్షి):** గురువారం లింగాల గణపురం మండలం వడిచర్ల గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గురువెందుల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ లింగాల గణపురం మండల కార్యదర్శి రావుల సదానంద్ హాజరై మాట్లాడుతూ కమ్యూనిస్టులు పెరిగితేనే ప్రజలకు రక్షణ, దేశ స్వాతంత్రాన్ని సాధించడంలో కమ్యూనిస్టులు వీరోచిత పోరాటాలు చేసినారు.ఎంతోమంది అమరులైనారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజ్యాంగ రక్షణ సాధనకు కృషి చేసేది కమ్యూనిస్టులే అని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసి తెలంగాణ సాధనలో కమ్యూనిస్టు పార్టీల పాత్ర చాలా ప్రాముఖ్యం అన్నారు. అందుకే యువత ,మహిళ, కార్మిక ,శ్రామికులు కమ్యూనిస్టుల పార్టీ వైపు చూస్తున్నారు అన్నారు. ఇంకా ప్రజల సమస్యలపై పోరాటం చేయడానికి కమ్యూనిస్టు పార్టీలో చేరడానికి మొగ్గు చూపుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ జనరల్ సెక్రెటరీ సానిక వీరస్వామి, జాయింట్ సెక్రెటరీ సానిక ఉపేందర్, కొలిపాక రవి, గండి ఉపేందర్, జోగు పరశురాములు, రేగు శ్రీశైలం, కేమిడి నర్సయ్య, సానిక మల్లేశం, వటపల్లి వెంకటేష్, కెమిడి యాదగిరి, కొంగరి నరేష్, నోముల వెంకటయ్య పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగింపు

**భూపాలపల్లి, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** భూపాలపల్లి మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ వారి ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఎల్ఆర్ఎస్ 2020 క్రమబద్ధీకరణ కోసం 25 శాతం రాయితీని క్రమబద్ధీకరణ చేయు సమయాన్ని 30/04/2025 వరకు పొడిగించడం జరిగినది. కావున ఇట్టి అవకాశాన్ని భూపాలపల్లి పట్టణం ప్రజలు సద్వినియోగపరుచుకోగలరని మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ ప్రకటనలో తెలియజేశారు. పట్టణ ప్రజలు ప్రభుత్వం కల్పించినటువంటి 25 శాతం రాయితీని సద్వినియోగపరచుకొని వారి ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరించుకోవాల్సిందిగా తెలియజేశారు.

# పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తాం



**భూపాలపల్లి, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణి ఉన్నత పాఠశాల రెండు దశాబ్దాల క్రితం(15.6.2004) ప్రారంబించినప్పటికి పాఠశాలకు గుర్తింపు నిచ్చే ప్రవేశ ద్వారం లేకపోవడం వలన ప్రత్యేకంగా పాఠశాలను గుర్తించ లేని విదంగా ఉన్న విషయాన్ని సింగరేణి పాఠశాల ప్రదానోపాద్యాయురాలు ఝాన్సి రాణి సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారు . భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి అతి శీఘ్రంగా పాఠశాల పేరును సూచించే బోర్డును ఏరియా వర్క్ షాప్ డివైజియం అరుణ్ సహకారంతో తయారు చేయించి పాఠశాల ప్రవేశద్వారం ప్రారంబించినారు. ఈ కార్యక్రమంలో కవీంద్ర ఎస్ఓటుజిఎం, రవికుమార్ డివైజియం సివిల్, పాఠశాల కరస్పాండెంట్ మారుతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం పర్యటిస్తూ పాఠశాల మిగితా సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కరించే విదంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# దేవాలయ భూమి సర్వే చేసిన ఏడి మన్నెంకొండ



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో గల భూమి అన్యాక్రాంతం కాకుండా ఉండడం కోసం సోమవారం ఏడి మన్నెంకొండ దేవాలయ భూమి గుట్ట చుట్టూరా గల సర్వే నెంబర్ 229/1 విస్తీర్ణంగల భూమినీ సర్వే చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చైర్మెన్ పొట్ల పల్లి శ్రీధర్ రావు,దేవాలయ కార్యనిర్వహణ అధికారిని బి లక్ష్మీ ప్రసన్న, ధర్మకర్త మండలి సభ్యులు గణగోని రమేశ్, తాళ్ళపల్లి బిక్షపతి, వేముల వెంకటేశ్వర్లు, కొలి పాక రాజు, చిల్పూర్ సరస్వతీ ,డిఐ నూకరాజు, దేవా లయ జూనియర్ అసిస్టెంట్ కే మోహన్, అర్చకులు బి రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమాచా ర్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన వైద్యాధికారులు



**పరకాల, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఏర్పాటుచేస్తున్న మెగా జాబ్ మేళా నేడు శుక్రవారం రోజున పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్ జరిగే పరకాల నియోజకవర్గం జాబ్ మేళా ఏర్పాట్లను జిల్లా వైద్య ఆరోగ్యా శాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య , ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లలితాదేవి గురువారం రోజున సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొనే అవకాశం ఉన్నందున శాసన సభ్యులు, కలెక్టర్ ఆదేశాల ప్రకారం మెడికల్ క్యాంపు ను ఏర్పాటుకు పరిశీలన చేసి స్థానిక రాయపర్తి పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో డాక్టర్ లను సిబ్బందిని మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాల్సిందిగా అదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొక్కొండ దివ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి , పరకాల వ్యవసాయ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి రెడ్డి,సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభం



**భూపాలపల్లి, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 3వ వార్డులో ప్రారంభమైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర డిసిసి అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ప్రారంభించారు. 3వ వార్డులో ప్రారంభమైన యాత్ర 9వ వార్డు కాంగ్రెస్ నాయకులకు జాతీయ జెండాను అందించిన రాఘవపురం కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో . ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు అయితే ప్రకాష్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బిజెపి ఈ మధ్యకాలంలో మహాత్మా గాంధీని బాబాసాహెబ్ అంబేద్కర్ ను రాజ్యాంగాన్ని అవహేళనగా మాట్లాడుతూ పైశాచిక ఆనందం పొందుతున్న మతతత్వ బిజెపి పార్టీ. స్వతంత్ర భారతదేశంలో స్వతంత్ర పోరాటంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను.దేశ అభివృద్ధికి వారేసిన పునాదులను ఈ దేశ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ బడుగు బలహీన వర్గాలకు అందాల్సిన ఫలాలు అందకుండా చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుంది అన్నారు. ప్రజలు బి ఆర్ఎస్, బిజెపి ఆర్ఎస్ఎస్ పై తిరగబడి ఈ దేశం నుంచి తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ కార్యక్రమంలో పట్టణ కోఆర్డినేటర్ మెంగాని అశోక్, పీసీసీ సభ్యులు దబ్బెట రమేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చల్లూరి సమ్మయ్య, మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, సజ్జనపు స్వామి, పానుగంటి శ్రీనివాస్ హారిక, వార్డు కమిటీ అధ్యక్షుడు అరుణ్, రమణాచారి, పొనగంటి శ్రీనివాస్, తాటి అశోక్ గౌడ్, సుభాష్,ఎద్దు పుష్ప,పద్మ, ఇర్ఫాన్, పెరుమాండ్ల తిరుపతి, అశోక్, వార్డు కమిటీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

♦ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పాలకుర్తి, ఏప్రిల్ 03(జనంసాక్షి) : జనగామ జిల్లా, పాలకుర్తి మండ లం, వల్మీడీ లో ఈ నెల 6న జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే మామి డాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శ్రీ సీతారా మచంద్రస్వామి ఆలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళ్యా ణం రోజున ఆలయానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యా లకు గురికావద్దని, ఆలయ అధికారులు అన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేసవి కాలం కావడంతో భక్తులకు ఎండ వేడిమి తాక కుండా ఉండేందుకు చలువ పందిళ్లు వేయాలని సూచించారు. పరి సరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచా లని, ముఖ్యంగా తాగునీరు విషయంలో అదికారులు నిర్లక్ష్యం చేయ వద్దని సూచించారు. భక్తులకు అన్నదానం, భోజన వసతులు. మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. ఆలయ పరిసరాల్లో కళాకారులతో సంస్కృతిక కార్యక్రమాలతో పాటు గ్రామానికి చెందిన భక్తులు భజన, కోలాటాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు డీపీవో స్వరూప, ఆర్డీవో డీ.ఎస్ వెంకన్న, మార్కెట్ చైర్ పర్సన్ లావుడియా మంజుల. తహసీ ల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సం ధ్య, ప్రశాంతి, ఈవో మోహన్ బాబు, సీఐ మహేందర్రెడ్డి ఎస్సై పవన్ కుమార్, తదితరులు ఉన్నారు.



## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 03(జనంసాక్షి) :** దొడ్డి కొమరయ్య జయంతిని పురస్కరించుకొని సంక్షేమ భవనము వెనుకబడిన తరగతుల శాఖ అధ్వార్యంలో శ్రీ దొడ్డి కొమరయ్య, జయంతిని ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి చిట్టిరెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరాత్వమే ప్రధాన కారణం అని తెలంగాణ సాయుధ పోరాటానికి మహోన్నత ఉద్యమానికి ఆద్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన వారు నరిగె రాజ్ కుమార్ ములుగు జిల్లా కురుమ సంఘ అదృక్షుడు, యారి మల్లయ్య ములుగు జిల్లా కురుమ సంఘ ఉప అద్యక్షుడు, కోరే రాజబాబు గ్రామ అద్యక్షుడు మరియు జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి లక్షణ్ నాయక్, బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత, మానస, రేణుక, సాడలు, ప్రతాప్, కుమారస్వామి, నాలుగవ తరగతుల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

♦ మంత్రి సీతక్క



**ఏటూరునాగారం, ఏప్రిల్ 03(జనంసాక్షి) :** మండలంలోని రామన్న గూడెం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్- పూజిత వివాహమునకు హాజరై నూతన వధువవరులను ఆశీర్వాదించిన పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు చిటమట రఘు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, జిల్లా, మండల, గ్రామ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కాటారం మార్చ్ 3 (జనంసాక్షి) :** కాటారం జూనియర్ కళాశాల మైదానంలో శ్రీపాద ట్రస్ట్, పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈనెల 7, 8 తేదీలలో ఉచిత కంటి వైద్య శిబిరం సమావేశం ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఏప్రిల్ 7, 8వ తేదీ లలో కాటారం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉచిత కంటి వైద్య ఆరోగ్య శిబిరం శ్రీపాద ట్రస్ట్ మెమోరియల్, పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, పరీక్షలలో క్యాట్రాక్ ను గుర్తించి వారికి ఉచిత ఆపరేషన్లు, ఉచిత కంటి అద్దాలు ఇస్తారని పేర్కొన్నారు. పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరమైతే హైదరాబాద్ పుష్పగిరి హాస్పిటల్ ఆపరేషన్ చేయించి పేషెంట్లను ఉచిత రవాణా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్లు అద్దాలు పూర్తిగా ఉచితంగా చేయబడుతాయ కావున ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని,ఉచిత కంటి వైద్య ఆరోగ్య శిబిరాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఇట్టి సమావేశ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ గారు మరియు స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక గారు డాక్టర్ సందీప్ గారు మరియు కాలేశ్వరం వైద్యాధికారిని డాక్టర్ సుష్మిత డాక్టర్ కళ్యాణి అంబటిపల్లి డాక్టర్ వినయ్ తాడిచెర్ల మరియు మహేందర్ నాథ్ యాదవ్ గారు ఆప్తమిక్ ఆఫీసర్స్ బూరుగు రవి మరియు టి సత్యనారాయణ ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి గారు స్థానిక నిర్మల ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను చెల్లింపులో 5% శాతం రిబేట్

**భూపాలపల్లి ఏప్రిల్ 3 (జనంసాక్షి):** భూపాలపల్లి పురపాలక శాఖ, తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఆదేశాల ప్రకారము 2025-26 వ ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన ఆస్తి పన్ను పూర్తిగా చెల్లించిన వారికి ఎర్లీ బర్డ్ ఇన్సెంటివ్ స్కీం వర్తింపజేసి అట్టి ఆస్తి పన్నులో 5% రాయితీ ఇచ్చి పన్ను చెల్లించుటకు వెసులుబాటు కల్పించారు. ఈ 5% రిబేట్ వెసులుబాటు 30/ఏప్రిల్/2025 వరకు గలదు, కావున భూపాలపల్లి పట్టణ ప్రజలు ఇట్టి సదవకాశాన్ని వినియోగం కోవాలని మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ తెలియజేశారు. పట్టణ ప్రజలు వారి ఇంటి పన్నులు,నల్ల పన్నులు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి పాలుపంచుకోగలరని అన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభం



**భూపాలపల్లి, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి సెగ్గంపల్లి 1వ వార్డు, 2 వార్డు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని 24వ రేషన్ షాపు సెగ్గంపల్లి 1వ వార్డు 27వ రేషన్ షాప్ 2 వార్డ్లో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం ,పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకొచ్చి అభివృద్ధి పదంలో నడిపిస్తున్నాడు. మహిళలకు నిరుద్యోగులకు ,రైతులకు ,కూలీలకు ఎన్నో పథకాలను తీసుకొచ్చి ఆదుకుంటున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కింది, భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గెలిచి 15 నెలలు గడిచిన కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను కోట్లాది రూపాయలను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నాడు. రోజుకు 18 గంటలు అహర్నిశలు కష్టపడుతూ ప్రజల శ్రేయస్సు అభివృద్ధిలో దూసుకుపోతున్నారు .ఈ రాష్ట్రం ప్రభుత్వం ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమ లు చేస్తున్నారు. రాబోయే రోజులలో ఇంకెన్నో పథకాలు తీసుకొచ్చి పేదలను అదుకునే దిశగా కృషి చేస్తున్నారు అని కొనియాడటం జరిగింది. రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బౌతు విజయ్ కుమార్, చల్లూరి సమ్మయ్య,బౌతురాజేష్, బుర్ర అనిల్, బుర్ర కార్తీక్ ,తిరుపతి రెడ్డి, అహ్మద్ పాషా, అరుణ, పద్మ దుర్గం శ్రీకాంత్, అట్టల క్రాంతి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొగిలిచర్లలో సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభం



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 3(జనంసాక్షి) :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని గురువారం వరంగల్ జిల్లా జిడబ్ల్యూ ఎంసీ పరిధి 15 వ డివిజన్ మొగిలిచెర్ల గ్రామం లో స్థానిక శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి లతో కలిసి ప్రారంభించినారు . ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.సత్య శారదాదేవి పాల్గొని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్య రాణి ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి కార్పొరేటర్ ఆకుల మనోహర్ డిఎస్డిఓ కిష్టయ్య తహసీల్దార్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య

◆ జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 3, (జనంసాక్షి) :** నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, కుల సంఘాల నాయకులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. నిజాం నిరంకుశ పాలనలో అణిచివేతకు గురవుతున్న ప్రజల ఆత్మగౌరవం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంలో దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై చైతన్యపరిచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని తెలిపారు. దేశ స్వాతంత్రం, ప్రజల సంక్షేమం కోసం విరోచితంగా పోరాడి, ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావిత రాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, కుల సంఘాల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై మసలుకోవాలి

◆ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలి





**ఖానాపూర్, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ప్రభుత్వ ఉద్యోగులు మసలుకోవాలని, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్, కడెం, దస్తురాబాద్, పెంబి మండల స్థాయి అధికారులతో ప్రత్యేక రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయి అధికారులను స్థానిక సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను నిరుపేద లబ్ధిదారుల దరికి చేరేలా చూడాలని ఆదేశించారు. ప్రతిష్టాత్మకంగా పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఆ పథకాలు ప్రజల దరికి చేరాలంటే ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రానున్న వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి ఏ కోశానా రాకుండా చూడాలని ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే సిసి రోడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులపై సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే ఉపేక్షించే ప్రసక్తి లేదని నొక్కి చెప్పారు. స్థానికంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిజమైన ప్రభుత్వ పథకాల వర్తింపుకు అర్హులైన లబ్ధిదారులనే ఎంపిక చేయాలని, దళారీలు మధ్యవర్తిత్వం చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ హెచ్చరించారు. నియోజకవర్గ కేంద్రంలోని రోడ్డు పనులను వెంటనే పునరుద్ధరించాలని సంబంధిత శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను పరిశీలించి నీటి నిలువలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ భూమన్న, మాజిద్ లతోపాటు కడెం,ఖానాపూర్,దస్తురాబాద్, పెంబి మండలాల మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకుర్తి చౌరస్తాలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

◆ స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు తక్షణ చర్యలు





**పాలకుర్తి, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** వారెవ్వా ఎమ్మెల్యే అంటే గిట్ల ఉండాలే.. పొద్దున చెప్పినం, మధ్యాహ్నం వచ్చింద్రు, సాయంత్రం అధికారులు పని మొదలు పెట్టిన్రు, వారెవ్వా అంటూ, పాలకుర్తి ప్రజల ప్రశంసల జల్లు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మధ్యాహ్నం రాజీవ్ చౌరస్తాలో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా. గురువారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు భద్రతపై స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాలకుర్తి చౌరస్తా నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం ఇక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగ కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్ నియంత్రణ కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. ప్రజల భద్రతే మా ప్రాధాన్యత. అధికారులే కాక, ప్రతి ఒక్కరూ నియమాలను పాటించి, భద్రతా ప్రమాణాలను అనుసరించాలని అధికారులను ఆదేశించగానే అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి, సాయంత్రానికి కొత్త స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు పనులు ప్రారంభించడంతో వ్యాపారస్తులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మునుపటి పాలకులు చెప్పి మరిచిపోయేవారు. కానీ, ప్రస్తుత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చెప్పింది చెప్పినట్టుగా అమలు చేయిస్తున్నారు. ప్రజల కోసం పట్టు వదలని నాయకురాలిగా నిలుస్తున్నారు అంటూ ప్రజలు ప్రశంసలు కురిపించారు. ఈ తనిఖీలో ప్రముఖ అధికారులు, ట్రాఫిక్ శాఖ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, స్థానికులు పాల్గొన్నారు. పాలకుర్తి అభివృద్ధిలో ఎమ్మెల్యే తీసుకుంటున్న చొరవ ప్రజలకు మరింత విశ్వాసాన్ని కలిగిస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు

# వరిధాన్యం అమ్ముకోవాలి

◆ మధ్య దళారులను నమ్మి రైతులెవ్వరు మోసపోవద్దు



**మంగపేట, మార్చి 30(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం రబీ సీజన్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని జిల్లా అడిషనల్ డీఆర్డీఓ బాలస్వామి అన్నారు. గురువారం సెర్ప్ డిఆర్డీఏ ఆధ్వర్యంలో మండలంలోని రమణక్కపేట (దుర్గాబాయి గ్రామసమైక్య) తిమ్మంపేట (అయ్యప్ప గ్రామసమైక్య) గంపోనిగూడెం (గణనాయక గ్రామసమైక్య) కమలాపురం (శ్రీ విఘ్నేశ్వర గ్రామసమైక్య)లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా అడిషనల్ డిఆర్డీఓ బాలస్వామి హాజరై ఐకెపి మండలశాఖ ఏపీఎం అప్పారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిఆర్డీఓ బాలస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రబీ సీజన్ లో సన్న రకం ధాన్యానికి రూ.2320, దొడ్డు రకం ధాన్యానికి రూ. 2300 లుగా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. అలాగే సన్న రకం ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్‌ను ప్రభుత్వం కల్పిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిసి జనార్ధన్, మల్లేశ్వరి, తార, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ



**బెల్లంపల్లి, ఏప్రిల్ 3, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో గురువారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్ సన్న బియ్యం పథకం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా రాష్ట్రంలో ప్రతి పేదవారికి ఇంటికి సన్న బియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నారని, అందులో భాగంగా ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ప్రకాష్, నాయకులు బొమ్మెన హరీష్ గౌడ్, చెన్నోజీ శంకరయ్య, మల్లా గౌడ్, గట్టు బానేష్, సుంకరి శ్రీనివాస్, సింగతి తిరుపతి, జనగామ తిరుపతి, తోట శ్రీనివాస్, చీర్ల కిషన్ రెడ్డి, పుప్పాల అంజన్న, గడ్డం సాంబమూర్తి గౌడ్,గడ్డం పెంటా గౌడ్, గడ్డం శ్రీనివాస్ గౌడ్, పోచి రెడ్డి, ఠాగూర్ గాజేందర్ సింగ్, బత్తిని వెంకటేష్ గౌడ్, ఓరం శంకర్, ఎండీ నజీర్, కంపెల రాజ శేఖర్, మిట్ట కిరణ్, చిరంజీవి, గోలే టీ సంధ్య, వెంకటేష్, రాహుల్, సంజీవ్, కుడెంత స్వామి, బుక్య రవి, రాజ్ కుమార్, అన్వేష్, సన్నీ, సంతోష్, రాచర్ల రాజేష్, మంచెర్ల సాయి, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 3, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం మైలారం గ్రామంలో గురువారం దొడ్డి కొమురయ్య 94వ జయంతి వేడుకలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కొమ్ము రాజన్న యాదవ్ మాట్లాడుతూ నిజాం సర్కార్ మీద పోరాటం చేసి రజాకార్ల గుండెల్లో నిదుర పోయిన దొడ్డి కొమురయ్యను తెలంగాణ సమాజం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను నేడు కొన్ని శక్తులు వక్రీకరిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కొమ్ము కిష్టయ్య, ఆవుల మల్లేష్, నాయిని నీలయ్య, బర్ల పోశం, కొమ్ము లింగయ్య, సందనవేణి సాయి, కొమ్ము సాయి, బన్నీ, వేల్పుల సాయి, ఈగం మహేష్, సందనవేణి అరుణ్, వేల్పుల రంజిత్, కొమ్ము బీరయ్య, మంచర్ల రాజు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ కోచ్ బదిలీ



**భూపాలపల్లి, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా నుండి బదిలీపై బెల్లంపల్లి ఏరియాకి వెళుతున్న స్విమ్మింగ్ కోచ్ భీమిని తిరుపతి ని ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగిందనీ ఏరియా అధికార ప్రతినిధి కాపూరి మారుతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తన విధులలో ఎలాంటి రిమార్కులు లేకుండా పనిచేశారని తను వెళ్లబోయే చోట కూడా ఇలాగే పని చేయాలని తెలియజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మాన గ్రహీత తిరుపతి మాట్లాడుతూ ఈ ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది అధికారులు గుండు రాజు, శ్రావణ్ కుమార్, రవి, చంద్రయ్య,శివ, ప్రణయ్, ప్రతిభ, స్పోర్ట్స్ సూపర్వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జై భీమ్ జై రాజ్యాంగం నినాదాల్ని పలికే నైతిక అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదు

- ధర్మ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్



**చిగురుమామిడి, ఏప్రిల్ 3(జనంసాక్షి) :** మహనీయుల పోరాటానికి ప్రతీక జై భీమ్, జై భారత రాజ్యాంగం అనే నినాదాల్ని పలికే నైతిక అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని కరీంనగర్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు తాళ్ల నరేష్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా అధికార కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై రాజ్యాగం అనే నినాదాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో గ్రామాల్లో చేస్తున్న పాదయాత్రలను ప్రజలు బహిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జై బాబు, జై భీమ్ నినాదాలు పూర్తిగా సిద్ధాంతపరమైన విరుద్ధమైన అంశాలని, మహాత్మా గాంధీ 1932లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశాల్లో బీసీ ఎస్సీ, ఎస్టీలకు, మహిళకు రావలసిన రాజకీయ విద్య ఉద్యోగ ఓటు హక్కులను పొందకుండా అడ్డుపడ్డారని, బీసీ ఎస్సీ ఎస్టీ మహిళా సమాజం ఏ విధంగా జై బాపు అనే నినాదం పలకాలో చెప్పాలని ప్రశ్నించారు. గాంధీ సిద్ధాంతం అంటే పూర్తిగా అగ్ర కులాలకు సంబంధించింది అని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాటానికి అడుగడుగున అడ్డుపడ్డ కాంగ్రెస్ పార్టీ కి జై భీమ్ అనే నినాదాన్ని పలికే నైతిక అర్హత కోల్పోయిందని అన్నారు. 1947 జరిగిన రాజ్యాంగ పరిషత్ ఎన్నికల్లో గెలవకుండా కుట్ర చేసి అంబేద్కర్ ను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని దుయ్యబట్టారు. అయినప్పటికీ అంబేద్కర్ ఆయన పోరాటంతో రాజ్యాంగం రచించి అనేక హక్కులు కల్పించాడని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని రక్షిస్తామని చెప్తూ కులగణన సిద్ధాంతాన్ని అమలు చేస్తామని చెప్పి, అగ్రకులాలకే రాజకీయ విద్య ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తున్నారని, ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు దానికి ప్రత్యక్ష సాక్ష మని అన్నారు. ఇది కులగణన సిద్ధాంతాన్ని పాటించి నట్లు ఎట్లా అవుతుందని ప్రశ్నించారు. బీసీవాదం, దళిత,ఆదివాసి గిరిజన వాదాల పట్ల వస్తున్న ఉద్య మాలను అణచివేయడం కోసమే కుట్ర పూరితంగా పాదయాత్రలు చేస్తున్నారని ధ్వజమెత్తా రు. ప్రజాపాల న పేరుతో అధికారంలోని వచ్చిన కాంగ్రెస్ పార్టీ మొదటగా 6 ఆర్ గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయాలని ప్రశ్నించారు. ధర్మ సమాజ్ పార్టీ పక్షాన అంబేద్కర్, పూలే, కాన్షిరాం సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు.

## రేకుర్తి విద్యానగర్‌లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

- అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి మెయిన్ రోడులో గల అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమై 17,18,19,20,39 డివిజన్ల మీదుగా కొనసాగించి విద్యానగర్ వాటర్ ట్యాంక్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీ మహాత్ముడి ప్రాధాన్యత తగ్గించే విధంగా బిజెపి ప్రవర్తిస్తుందని అదే విధంగా పార్లమెంట్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానపరచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న వారికి వ్యతిరేకంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల్లోకి పాదయాత్ర ద్వారా వెళ్తున్నామని అన్నారు. ఈ పాదయాత్రలో కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, ఎస్టీ సెల్ శ్రవణ్ నాయక్, ఎస్సి సెల్ కొరివి అరుణ్ కుమార్, బాలబాద్రి శంకర్, జక్కుల మల్లేశం, బోనాల శ్రీనివాస్, ఎండీ చాంద్, బబ్లు వర్మ, నర్స గౌడ్, వరాల నర్సయ్య, అస్తపురం రమేష్, గన్ను మహేందర్ రెడ్డి, అస్తపురం తిరుమల, వెన్నం రజిత రెడ్డి, జూపాక సుదర్శన్, కాంపెల్లి కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాలూరలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహశీల్దార్



**బోధన్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** సాలూర మండల కేంద్రంలో గురువారం సాలూర సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ శశి భూషణ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, రైతులు మరి ధాన్యంను దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యంకు 2320 రూపాయలు, సాధారణ రకంకు 2300 రూపాయలను అందించడం జరుగుతుందని అందువల్ల రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకే తరలించాలని ఆయన కోరారు. ప్రభుత్వం వారికి బోనస్ సైతం అందించడం జరుగుతుందని అందువల్ల రైతులు ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ శశి భూషణ్ కోరారు. ఈ కార్యక్రమంలో సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్, సహకార సంఘం కార్యదర్శి బస్వంత్ రావు, సహకార సంఘం డైరెక్టర్లు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి

- పోస్టుల భర్తీలో రిజర్వేషన్ తప్పనిసరి
- సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తే చర్యలు
- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను ఈ నెల 30 లోగా పరిష్కరించాలని, ఉద్యోగ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా పాటించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, జిల్లా అధికారులతో ల్యాండ్, ప్రభుత్వ సేవలు, అట్రాసిటీ తదితర అంశాలపై కమిషన్ చైర్మన్, సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ... వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను ఈ నెల 30 లోగా పరిష్కరించాలని అన్నారు. అట్రాసిటీ కేసులు కోర్టులో నిలబడే విధంగా బలమైన సాక్ష్యాలను పోలీసులు సమర్పించి నిందితులకు శిక్షపడేలా చూడాలని కోరారు. కోర్టు స్థాయిలో పెండింగ్లో ఉన్న కేసులపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమీక్షించి త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అన్నారు. అట్రాసిటీ కేసుల్లో వైద్య ఆరోగ్య శాఖ నుండి పెండింగ్ లో ఉన్న అవసరమైన వైద్య నివేదికలు వెంటనే పంపాలని ఆదేశించారు. కులం సర్టిఫికెట్ సమర్పించని కారణంగా పెండింగ్లో ఉన్న కేసులకు సంబంధించి వెంటనే సంబంధిత సర్టిఫికెట్ జారీ చేయాలని తహసిల్దార్లకు సూచించారు. రెవెన్యూ శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్న భూమి సంబంధిత కేసులను ఈ నెల 30లోగా పరిష్కరించాలని ఆర్డీవోలను ఆదేశించారు. అంబేద్కర్ విద్యా నిధి పథకం కోసం ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో కులాంతర వివాహ ప్రోత్సాహకాలకు కావలసిన బడ్జెట్ వివరాలు సమర్పిస్తే ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీ లోను ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించినా, ఇతర కార్యక్రమాలకు మళ్లించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉద్యోగాల భర్తీలో, ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా



పాటించాలని, రిజర్వేషన్ రిజిస్టర్ ను తనిఖీ చేస్తామని తెలిపారు. ప్రతి నెలా గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించి గ్రామస్తులందరిని చైతన్య పరచాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాస్థాయి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని, ఈ సమావేశానికి జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ఎజెండా తమకు పంపించాలని అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఏవైనా వసతులు, సౌకర్యాలు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం అవలంబించాలని, ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలని పోలీసు శాఖకు సూచించారు. కరీంనగర్ బాలసదనంలో పెరిగిన అనాథ ఎస్సీ యువతికి వివాహం జరిపించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని, జిల్లా సంక్షేమ అధికారి సబితను ప్రత్యేకంగా అభినందించారు. వివిధ శాఖల వారీగా ఎస్సీ, ఎస్టీ నిధుల కేటాయింపు, ఉద్యోగాల భర్తీ తదితర అంశాలను సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్, ఆర్డీవోలు జిల్లా స్థాయి అధికారులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నూగూర్ వెంకటాపురం, ఏప్రిల్ 3(జనంసాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లోమొక్క జొన్న పంట వేసి నష్ట పోయి ఆత్మ హత్యలు చేసుకున్న కుటుంబాలను పరామర్శించి, వారికి మనో ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నుండి నష్ట పరిహారం వచ్చే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం మండలంలో సన్న బియ్యం పథకాన్ని ములుగు ఆడిషనల్ కలెక్టర్, జిల్లా సివిల్ సప్లై అధికార్ల తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం మండలంలో 28మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతి నిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత



**పాలకుర్తి, ఏప్రిల్ 03(జనంసాక్షి) :** మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన బెల్లంకొండ సోమయ్య ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందగా, గ్రామానికి చెందిన మిత్రులు, యువకులు బాధిత కుటుంబానికి బాసటగా ఉండి రూ.56.522 నగదును అందచేశారు. ఈ సందర్భంగా పెంత అశోక్, బత్తిని నరేష్ మాట్లాడుతూ గత కొన్నేళ్ల నుంచి గ్రామంలో నిరుపేదలు ఎవరు మరణించిన తమకు తోచిన సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. సోమయ్య కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కల్లెం నర్సింహులు, బత్తిని మదన్. పర్శరాములు, దేవసాని నరేష్, నీరటి శ్రీనివాస్, పందిబోయిన సురేష్, బెల్లంకొండ వెంకన్న, సందీప్ ఉన్నారు.

## కార్యాలయంలో అటెండర్‌తో కారు కడిగిస్తున్న తహసిల్దార్



**భీమదేవరపల్లి,ఏప్రిల్ 03(జనంసాక్షి) :** ప్రజలకు సేవలు చేయాల్సిన రెవెన్యూ సిబ్బంది తమ ఉన్నతాధికారుల సేవలో నిమగ్నమైపోతున్నారు. బానిసత్వ వ్యవస్థను ఎప్పుడో రద్దు చేసినా నేటికి పలు పనులు చేయించుకుంటూ వెట్టి చాకిరి వ్యవస్థను మళ్లీ తెస్తున్నారు. భీమదేవరపల్లి మండలం తహశీల్దారు కార్యాలయంలో ఈ పరిస్థితి నెలకొంది, తహశీల్దారు ప్రవీణ్ కుమార్ విధులకు కారులో వస్తారు. వచ్చిన వంటనే అ కారును అటెండర్ రోజు శుభ్రం చేయాలి. తహశీల్దారు బయటికి పోవాలంటే రెవెన్యూ సిబ్బంది కారుకు డ్రైవర్ గా పోవాల్సిందే తహసిల్దార్ వ్యక్తిగత సేవలు తరలిస్తూ ఉంటాడు. గురువారం 11 గంటల సమయంలో అటెండర్ కారును శుభ్రం చేస్తూ. కనిపించారు. తహశీల్దార్ కార్యాలయంలో అర్డర్లీ వ్యవస్థ పై ఇటీవల స్థానికంగా పెద్ద చర్చే నడుస్తోంది. బయట చెబితే రెవెన్యూ ఉన్నతాధికారులు ఎక్కడ ఇబ్బందులు పెడతారోనని ఫోటోలకు కనిపిం చకుండా జాగ్రత్తలు తీసుకుంటుండటం గమనార్హం. అటెండర్లతో కారు శుభ్రం పై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక సొంత కారు ను కార్యాలయంలో కడిగించడం ఎంతవరకు సమంజసమని మరి కొందరు ప్రశ్నిస్తున్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోదించాలి

● మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి




**భీమదేవరపల్లి, ఏప్రిల్ 03(జనం సాక్షి) :** మండలంలోని ముల్కనూర్ గ్రామంలోని ఎస్.ఆర్.కె ఇంగ్లీష్ మీడియం స్కూల్ 15 వ, వార్షికోత్సవం విద్యార్థులు తల్లిదండ్రులతో ఎంతో ఉత్సాహంగా బుధవారం సాయంత్రం జరిగింది. విద్యార్థులు వివిధ రకాల డాన్సులు, పాటలతో, వేషాలతో అలరించారు. విద్యార్థిని విద్యార్థులు తమ లక్షాలని నిర్దేశించుకొని అత్యున్నత శిఖరాలని చేరుకోవాలని అన్నారు. క్రమశిక్షణతో పాఠశాల పేరు నిలబెట్టాలని సూచించారు. అలాగే క్రీడలు, విద్య ఇతర రంగాలలో రాణిస్తే గుర్తింపు లభిస్తుంది అని అన్నారు. పాఠశాల మేనేజ్మెంట్ నెలకు ఒకసారి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల పూరోభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.

స్కూల్ కరస్పాండెంట్, ఛైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ, స్కూల్ 15 వ, వార్షికోత్సవం విద్యార్థులతో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పిల్లలకు ఇలాంటి ఈవెంట్స్‌తో ఎంతో ఆక్టివ్‌గా తయారవుతారని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో (2025-26) తమ స్కూల్‌లో నర్సరీ నుంచి 10 వ, తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు శనిగరం సదానందం, పచ్చునూరి సురేష్ మాట్లాడుతూ, ఇలా వార్షికోత్సవ వేడుకలు స్కూలు యాజమాన్యం నిర్వహించడం వల్ల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటారని అన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు...

యుకేజి పూర్తి చేసుకున్న విద్యార్థులకు బుధవారం రోజు గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పట్టాలు, ధ్రువీకరణ పత్రాలను ముఖ్యఅతిథి అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ట్రస్మ చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు, మండల విద్యాధికారి సునీతరాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి తమ పాఠశాలలో యూకేజి పిల్లలకు పిల్లలకు నిర్వహించిన కార్యక్రమాలను వారు సాధించిన విజయాలను విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేసి వారిని అభినందించారు.

అలిగిరెడ్డి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా దినదినాభివృద్ధి చెందుతూ, విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడంలో పురోగతిని సాధిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రాంత పాఠశాలలకు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నారని, అందుకు పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని అన్నారు.

లీడ్ గ్రూప్ సీనియర్ అడ్వైజర్ నిఖిల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయికి అందించాలని సంకల్పంతో "లీడ్" ఆడియో, వీడియో విజువలైజేషన్లో తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "లీడ్" డిజిటల్ తరగతుల బోధనలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పీవీ మదన్మోహన్, హుస్నాబాద్ ట్రస్మా నాయకులు నరసింహారెడ్డి, కే.నారాయణరెడ్డి,బుర్ర రాజేందర్, శ్రీధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి హుజరాబాద్ ట్రస్మ నాయకులు రాజ్ కుమార్, కోటేశ్వర్, మహిపాల్ రెడ్డి భీమదేవరపల్లి ట్రస్మా నాయకులు యాదగిరి, రాజేశం,గోపాల్ రెడ్డి, అశోక్ హడుప్స నాయకులు వాసుదేవ రెడ్డి,సత్య భూషణ్ విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాటి ఛార్జ్ చేయడం సిగ్గుచేటు

● బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిప్



**భూపాలపల్లి, ఏప్రిల్ 3 (జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ ఆధ్వర్యంలో. సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా గాలీఫ్ మాట్లాడుతూ హైదరాబాదులో సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పై పోలీసులతో లాటి చార్జ్ చేయించడం సిగ్గుచేటు , యువత తలుచుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వ కూలిపోతుందని సెంట్రల్ యూనివర్సిటీ భూములను ఒక గుంట భూమి అమ్మిన కూడా విద్యార్థుల సత్తా ఏమిటో చూపిస్తామని, నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు తిరగలేరని ఇప్పటికైనా విద్యార్థులకు క్షమాపణ చెప్పి వన్యప్రాణులకు అవసరమైన సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకకు తీసుకోవాలని సయ్యద్ గాలిఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర కళాశాలల కన్వీనర్ మంద మహేష్,వంశి,సాధు దేవేందర్,రమేషు,కిరణ్,వాకిటి రాజు, శ్రీను,రఘు,గుర్రపు నాగరాజు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి, మాచవేని రవీందర్ ,కంబాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పర్వతగిరి ఏప్రిల్,03 (జనం సాక్షి) : పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్థంభ,హెూమం కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మెన్ యం. మనోజ్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు చిన్న పాక శ్రీనివాస్ మాజీ సర్పంచ్ ఆమడగాని రాజు దుర్గ రావు వేల్పుల శ్రీనివాస్ కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ట్రస్మా ఆధ్వర్యంలో విద్యార్థికి సన్మానం

**పర్వతగిరి ఏప్రిల్, 03 (జనం సాక్షి) :** పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి చెందిన శ్రీ సాయి విద్యాలయం విద్యార్థి భూక్య తిరుపతి ఇటీవల విడుదలైన నవోదయ ఫలితాలలో జవహర్ నవోదయ స్కూల్ వరంగల్ నందు సీటు సాధించాడు. ఈ సందర్భంగా ట్రస్మా వరంగల్ జిల్లా అధ్యక్షులు చల్ల నాగార్జున రెడ్డి అభినందిస్తూ, సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి విద్యాలయం కరస్పాండెంట్ వర్ధన్న పేట ముఖ్య సలహాదారులు గడ్డం వెంకటేశ్వర్లు, ట్రస్మా జిల్లా సహాయ కార్యదర్శి కోడూరు అశోక్ కుమార్,వర్ధన్న పేట జోన్ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి హరికుమార్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పర్వతగిరి ఏప్రిల్, 03 (జనం సాక్షి) :** పర్వతగిరి మండలంలోని చౌటపల్లి గ్రామ పరిధిలోని , హట్యతండా కి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త బాధావత్ రవి కూతురి వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ యం. మనోజ్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాధవరావు చిన్నపాక శ్రీనివాస్ వంశీ రావు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ, బాలల అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన



**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 3(జనంసాక్షి):** కిలా వరంగల్ మండలంలోని కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాల నందు మానవ మరియు బాలల అక్రమ రవాణా నిర్మూలనపై సైబర్ క్రైమ్ మీద అవగాహన కార్యక్రమం ఎఫ్ ఎమ్ ఎమ్ సాంఘిక సేవ సమితి కిలో వరంగల్ మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్ గారి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ సుదర్శన్ మాట్లాడుతూ బాలల మరియు మానవ అక్రమ రవాణా దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలలో, ఎక్కువగా చిన్నపిల్లల పట్ల బాలికల పట్ల అవగాహన పెంచినట్లయితే అక్రమ రవాణాకు గురికాకుండా జాగ్రత్త పడతారని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ కేసు వర్కర్ రజిత మాట్లాడుతూ పిల్లలపై లైంగిక వేధింపులు, దినదినం ఎక్కువ అవుతున్నాయి, సొంత వారితోను, ఇతరుల పట్ల సభ్య సమాజంలో అమానవీయ కార్యక్రమాలు చోటు చేసుకున్నాయి. వీటిని అరికట్టాలంటే ప్రజలలో విద్యార్థి విద్యార్థులలో ఉపాధ్యాయులలో అవగాహన కల్పించినట్లయితే కొంత మట్టుకు వీటిని అరికట్టడానికి బోధపడతాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్, ఉపాధ్యాయులు బిక్షపతి, రేఖ ,వీరేంద్ర ప్రసాద్ , భరోసా సెంటర్ సెంటర్ రజిత ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**పాలకుర్తి ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** ఈనెల 27న వరంగల్ లో జరగనున్న భారత రాష్ట్ర సమితి రజతోత్సవ భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రజతోత్సవ బహిరంగ సభకు జన సమీకరణ నిర్వహణ అంశంపై మండల పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్లో నిర్వహించే రజతోత్సవ సభకు మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో భారత రాష్ట్ర సమితి మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు. తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు అధ్యక్ష కార్యదర్శులు యువజన నాయకులు సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసానికి దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలి..

● జిల్లా సంక్షేమ అధికారి కె శిరీష.

**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 03(జనంసాక్షి) :** ములుగు జిల్లాలోని దివ్యాంగులందరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం నందు స్వయం ఉపాధి పొందుట కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదని జిల్లా సంక్షేమ అధికారి కె శిరీష తెలిపారు. కాగా ఇట్టి పథకము నందు దరఖాస్తు చేసుకొను దివ్యాంగులకు 5% రిజర్వేషన్ అమలులో ఉన్న విషయం దృష్ట్యా ప్రతి ఒక్క దివ్యాంగులు ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని లోన్ కొరకు దరఖాస్తు చేసుకోగలరు. మొత్తం కేటాయించిన యూనిట్లలో దివ్యాంగులకు 5% రిజర్వేషన్ అమలవుతుంది ఈ యొక్క అవకాశం ఏప్రిల్ 14 వరకు పొడగించినట్టు తెలిపారు.

# కడుపునిండా సన్నబియ్యంతో అన్నం పెట్టడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**పర్వతగిరి ఏప్రిల్, 03 జనం సాక్షి) :** పర్వతగిరి మండల పరిదిలో దౌలత్ నగర్, చింత నెక్కొండ మరియు ఎనుగల్లు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక సన్నబియ్యం పంపిణీ పథకంలో మండల తహసీల్దార్ వెంకటస్వామి, మండల ఎం పి డి ఓ శంకర్ నాయక్ తో కలిసి పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస నాయక్ ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో నీరు పేదల ప్రజలకు కడుపునిండా మూడు పూటలు సన్నబియ్యంతో భోజనం పెట్టడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలె తప్ప ఏది నెరవేర్చలేదని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమములో గ్రామ పార్టీ అధ్యక్షులు కతుల వెంకన్న యాదవ్ ఓరుగంటి శ్రీనివాస్ తొర్రి కుమార్ యాదవ్,ముఖ్య నాయకులు,పంచాయితీ కార్యదర్శులు,వివిధ హెూదాల మండల జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తండాలను జీపీలుగా సాధించిన ఘనత ఎల్‌హెచ్‌పిఎస్‌దే

● బెల్లయ్య నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం

**మహబూబాబాద్ ప్రతినిధి(జనంసాక్షి) :** లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, తేజవత్ బెల్లయ్య నాయక్ నాయకత్వంలో ఎల్ హెచ్ పి ఎస్ చేసిన చొరవ ఫలితంగానే గోర్ బోలి భాషను ఎనిమిదో షెడ్యూల్లోకి చేర్చాలని చేస్తూ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేయడం జరిగిందని, ఎల్ హెచ్ పి ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ బోడ లక్ష్మణ్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బోడ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ....తక్షణమే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బంజారాలు 13 కోట్ల మంది మాట్లాడుతున్నటువంటి బంజారా భాషను ఎనిమిదో షెడ్యూల్ లోకి తక్షణమే చేర్చాలని అన్నారు.మూడు



దశాబ్దాలుగా లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) లంబాడీల లో రాజకీయ సామాజిక ఆర్థిక అంశాలపై చేసిన పోరాటాల ఫలితంగానే అనేక హక్కులు గిరిజనులకు లభించాయని రాష్ట్రంలో 3000 పైగా తండాలను గ్రామపంచాయతీలుగా చేయడంలో సంఘం విజయం సాధించిందని, గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుండి నుండి 10% చేయడంలో ఎల్ హెచ్ టి ఎస్ కీలకపాత్ర పోషించిందని, సంఘ నిర్మాణం ప్రతి తండాలో నిర్మాణం చేసుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు.ఈ సందర్భంగా గోర్ బోలి భాషను ఎనిమిదో షెడ్యూల్లోకి చేర్చుతూ అసెంబ్లీ తీసుకున్న నిర్ణయం పట్ల జాతీయ అధ్యక్షులు తేజవత్ బెల్లయ్య నాయక్ నాయకత్వంను అభినందిస్తూ వారి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రామ్మూర్తి నాయక్, జిల్లా నాయకులు భూక్యా రమేష్,మూడు రవి నాయక్,అజ్మీర శీను నాయక్,తేజవత్ మంగీలాల్, అజ్మీర వెంకన్న,కూన్సత్ దేవేందర్, బోడ చందు,వీరన్న బానోత్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ రథం ఉచితంగా అందించాలి

● సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్



**మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 03(జనం సాక్షి):** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చనిపోయిన వారికి అందించే వైకుంఠ రథం 1000 రూపాయలు తీసుకునే పద్ధతిని మానుకొని ఉచితంగా అందించాలని కోరుతూ మహబూబాబాద్ మున్సిపల్ డి ఈ ఉపేందర్ కి సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ గోదావరిఖని, రామగుండం లాంటి ప్రాంతాలలో ఒక్క రూపాయికే తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరికీ దహన సంస్కారాలు చేస్తున్నారని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కూడా తెల్ల రేషన్ కార్డ్ దారులు అందరికీ ఉచితంగా దహన సంస్కారాలు నిర్వహించాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న స్మశానవాటికల్లో బర్నింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయాలని పెరుగు కుమార్ డిమాండ్ చేశారు. దీనికి సానుకూలంగా డీ ఈ స్పందించి పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సభ్యులు రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, జంగిలి అనిల్, కొత్త రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత సన్న బియ్యం పంపిణీ

**రాయపర్తి,ఏప్రిల్ 3(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని పలు గ్రామాల్లో అధికారులతో కలిసి కాంగ్రెస్ మండల నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,ఆకుల సురేందర్ రావు,ఎండి నయీమ్,యాకుబ్ నాయక్, వెంకన్న, కాజా,అధికారులు డీఎఫ్ఓ నాగమణి, ఎంపీడీవో కిషన్, డిటిఓ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ ఐ చంద్రమోహన్,ఏవో వీరభద్రం,ఎంపిఓ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నారంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్

మహదేవపూర్ ఏప్రిల్ 3 (జనంసాక్షి) : మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో అన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మంచినీళ్ల దుర్గయ్య. మాట్లాడుతూ దేశంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తాని మాట్లాడినటువంటి అనుచిత వాక్యాలను ఖండిస్తూ మహాత్మా గాంధీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించి సంకల్పముతో ఈ మూడు సూత్రాలు మీద దేశం మొత్తం కార్యక్రమం జరుగుతుందని జై బాపు జై భీమ్ జై సంవిధాన్అభియాన్ నినాదాన్ని ప్రజలోకివిస్తృతంగా తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేములవాడి రమాదేవి శేఖర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తే శంకర్ మాజీ ఉపసర్పంచ్ దునే సమ్మయ్య. యూత్ నాయకులు పరుశవైన నగేష్ యాదవ్ సీనియర్ నాయకులు కుడుత చిన్నన్న బండం లక్ష్మారెడ్డి బండం జగన్ రేడ్డి. మహిళ నాయకురాలు ప్రజలు పాల్గొన్నారు.



# మల్రిపల్లి గ్రామాల్లో సన్న బియ్యం సంబరాలు

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 3(జనం సాక్షి):** సన్నబియ్యం పంపిణి కార్యక్రమంతో అన్ని ప్రాంతాల్లో పండుగ వాతావరణంలో మల్రిపల్లి మమతాపురం గ్రామాల్లో సన్న బియ్యం సంబరాలు కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మహ్మదపురం, మల్రిపల్లి లో ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి పాలాభిషేకం చేసి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో దుగ్గొండి తాసిల్దార్ రవిచంద్ర రెడ్డి,



నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాసరెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు , నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ దంజ్య నాయక్ , నర్సంపేట బ్లాక్ యూత్ నాయకులు డ్యాగం శివాజీ మరియు మహ్మదాపురం – మల్రిపల్లి గ్రామాల క్లస్టర్ ఇంచార్జి గోగుల ప్రకాష్ రెడ్డి ,మహ్మదాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దే కృష్ణంరాజ్ ,సొసైటీ మాజీ ఛైర్మెన్ కామ శోభన్ బాబు ,మల్రిపల్లి గ్రామ ఉపాధ్యక్షులు రాధారపు వనయ్య ,మహ్మదాపురం గ్రామ యూత్ అధ్యక్షులు ఆడెపు అనిల్ మరియు రెండు గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి...

**నూగూర్ వెంకటాపురం ఏప్రిల్ 3(జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లోని చిరుతపల్లి గ్రామం లో పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది.కుటుంబసభ్యుల వివరాల ప్రకారం చిరుతపల్లి గ్రామం లో చేలే మధు తండ్రి రమణయ్య, వయసు



(31)కులం కోయ, వృత్తి కూలి,అనే యువకుడు నిత్యం మద్యం సేవిస్తూ ఉండేవాడు.తన తండ్రి చిన్న తనంలో నే మరణించాడు. కుటుంబ సభ్యులు ఎవరు చెప్పిన మాట వినే వాడు కాదు. గత ఎనిమిది సంవత్సరాల క్రితం తాగిన మైకం లో పురుగు మందు తాగి భద్రాచలం ఏరియాలో ఆసుపత్రి లో చికిత్స చేయించుకున్నాడు.తల్లి కూలి పనికి వెళ్లిన సమయం లో10:30 గంటలకు మద్యం మత్తులో గుర్తు తెలియనిపురుగు మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులలో ఒకరైన తన బావ కోర్స సందీప్, వెంటనే 108 ద్వారా మండల కేంద్రం లోని ప్రభుత్వ దవాఖాన కు తరలించారు. పరిస్థితి విషమించడంతో ములుగు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తుంటే శాంతి నగర్ గ్రామం దాటాక పల్స్ రేటు పడి పోవడంతో ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అక్కడ డాక్టర్ మృతుడు మార్గం మధ్యలో ప్రాణం పోయినట్లు నిర్ధారించారు.మృతుని తల్లి చేలే సుగుణ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె తిరుపతి రావు తెలిపారు.చేలే మధు కి తల్లి,అన్నయ్య,తమ్ముడు ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు.

# ఆధ్యాత్మిక చింతనతో మనసుకు ప్రశాంతత

● శివాలయ కమిటీ అధ్యక్షులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి

చిట్యాల ఏప్రిల్ 3( జనంసాక్షి)ఆధ్యాత్మిక చింతనతో మనసుకు ప్రశాంతత చేకూరుతుందని శివాలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని నవాబుపేట గ్రామంలో శిధిలావస్థకు చేరుకున్న శివాలయాన్ని పునర్నిర్మించేందుకు గ్రామస్తులంతా కంకణ బద్దులయ్యారు. కాగా గుడి నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు గ్రామ ప్రముఖుడు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి నేతృత్వంలో ఆలయ కమిటీ సభ్యులంతా శివాలయ పునర్నిర్మాణానికి విరాళాలు సేకరిస్తున్నారు.



ఈ క్రమంలో చిట్యాల మండల కేంద్రానికి చెందిన పుణ్య దంపతులు బీరవోలు నిర్మల-త్రిలోక రెడ్డి దంపతులు శివాలయ పునర్ని ర్మాణానికి 2,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ సభ్యులు మోత్కూరి నరేష్, సర్వ శరత్, మందల రాఘవరెడ్డి, కొక్కుల సారంగం, తీగల నాగరాజు, తిప్పన వేణి రవి, బొమ్మ శంకర్ గౌడ్, అనగాని రాజయ్య, మోత్కూరి రాజు, కాల్వ సమ్మిరెడ్డి, చెక్క నర్సయ్య, శివాలయ ప్రధాన అర్చకులు రఘునందన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

**భూపాలపల్లి, ఏప్రిల్ 3 (జనం సాక్షి):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువ జన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు



కరుణాకర్ ఆధ్వర్యంలో జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఇన్చార్జి అలువాల కార్తిక్ హాజరై మాట్లాడుతూ ప్రతి మండలాలలో విస్తృత ప్రచారం చేయాలని ఎస్ సి యు భూములపై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యపు ఆరోపణలు తిప్పుకొట్టాలని యువజన కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రజినీకాంత్ , చరణ్, సాయి తేజ ,రంజిత్ ,జస్వంత్, ప్రసాద్, వెంకటేష్ కుమార్ , క్రాంతి , అశోక్ , రఘు వర్మ సురేష్ , అఖిల్ , ప్రేమ్ , వెంకటేష్ పవన్ రాజు కార్తీక్ మధుకర్ , మహేందర్ , తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ పర్యటన

**మహబూబాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ నేడు, రేపు పర్యటించనున్నారు. ఉదయం 07:30 హైదరాబాదు నుండి మహబూబాబాద్ కి బయలుదేరుతారు. ఉదయం 10:00 'అమ్మ పేరు మీద ఒక చెట్టు' పథకం కింద మహబూబాబాద్ కలెక్టరేట్‌లో మొక్క నాటుతారు. ఉదయం 10:30 మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ నందు ప్రభుత్వ జిల్లా స్థాయి, మరియు మండలస్థాయి గ్రామస్థాయి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. రేపు ఉదయం 08:00 ములుగు జిల్లా వెంకటాపురం మండలం చిరుతపల్లి, బర్లగూడెం గ్రామానికి బయలుదేరుతారు. 10:30 ములుగు జిల్లా వెంకటాపురం మండలం, చిరుతపల్లి మరియు బర్లగూడెం గ్రామాలను సందర్శించి, రైతు కుటుంబాలను పరామర్శించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సెక్రెటరీ, వ్యవసాయ శాఖ డైరెక్టర్, జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ శాఖ, పిఓ ఐటిడిఏ, జిల్లా ఉన్నతాధికారులతో సమావేశమవుతారు. సాయంత్రం 03:00 మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని నిలవంచ గ్రామాన్ని జిల్లా ఫారెస్ట్ అధికారులు, ఎలక్ట్రిసిటీ అధికారులతో సందర్శిస్తారు.